జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 28-5-2025 పేజీలు : 7



# నైరుతి వచ్చేసింది..

**సిరిసిల్ల :** రోహిణీ కార్తె వచ్చిందంటే ఎండ వేడికి మాడు పగిలిపోయేది. రోహిణిలో రోళ్లు పగిలే ఎండలు ఉంటాయనే నానుడిని వెనక్కి నెడుతూ నైరుతి రుతుపవనాలు రెండు వారాల ముందే రాజన్న సిరిసిల్ల జిల్లాను పలకరించాయి. మంగళవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షం కురిసింది. జిల్లా కేంద్రంలో కుండపోతగా కురిసిన వర్షానికి పలు ప్రాంతాలు జలమయంగా మారాయి. తొలకరి పలకరింపుతో జిల్లా ప్రజలకు ఊరట కలిగినా.. మెరుపులు, ఉరుములు, పిడుగులతో భయానికి గురిచేసింది. ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో పశువుల కాపరి దాసరి లక్ష్మణ్ (35) పిడుగుపాటుకు మృతిచెందాడు. సిరిసిల్లతో పాటు పలు గ్రామాల్లో చెట్లు నేలకూలా యి. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి వర్షం కురవడంతో ప్రజలు ఊరట చెందగా, రైతులు ఖరీఫ్ సాగుకు ఇబ్బంది ఉండదనే ఆశలతో ఉన్నారు. మూడు, నాలుగు రోజులుగా మోస్తరు వర్షాలు పడుతుండగా మంగళవారం భారీ వర్షం కురిసింది. మండలాల్లోని ఒర్రెలు, వాగులకు జలధార వచ్చింది. ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామ శివారులో వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపో యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సరాసరి 57.27 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో అత్యధికంగా వేములవాడలో 102.5 మిల్లీమీటర్లు, చందుర్తిలో 81.5, కోనరావుపేటలో 72.0 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బోయినపల్లిలో 63.0, ముస్తాబాద్‌లో 56.3, వేములవాడ రూరల్‌లో 52.8, వీర్నపల్లిలో 52.3, సిరిసిల్లలో 52.0, ఇల్లంత కుంటలో 30.5, ఎల్లారెడ్డిపేటలో 22.0, తంగళ్లపల్లిలో 21.5, రుద్రంగి 21.5, గంభీరావుపేటలో 3.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మరో మూడు రోజుల పాటు వరుసగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచిస్తోంది.

## ఇన్‌చార్జి మంత్రి ఉన్నట్టా.. లేనట్టా..?

**కరీంనగర్ :**
ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో నిత్య చైతన్యంగా ఉండే కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు, శ్రేణులు నిరాశ, నిస్పృహల్లో కొట్టుమిట్టాడు తున్నారు. ఇంతకు ఇక్కడ తమ పార్టీ అధికారంలోనే ఉందా..ఇన్‌చార్జి మంత్రి ఉన్నట్టా.. లేనట్టా.. ఉంటే నెలలు గడిచినా ఆయన జిల్లాకు ఎందుకు రాడు, జిల్లా కేంద్రానికి కీలకంగా ఉండే కరీంనగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు మంజూరు కావడం లేదు.. అసలు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలే ఎందుకు ఏర్పాటు కావడం లేదు అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లాకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఇన్‌చార్జి మంత్రిగా నియమి ంచారు. ఏడాదిన్నర గడిచినా ఆయన ఒకే ఒక సమీక్షా సమావేశంతో



సరిపెట్టుకున్నారు. ఆ సమావేశం కూడా రసాభాసాగా మారడంతో మళ్లీ ఆయన జిల్లాలో సమావేశం ఏర్పాటుకే ముందుకు రావడం లేదు అనే మాట వినిపిస్తున్నది. ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిద్దరి మధ్య ఆధిపత్య పోరో మరేమోగాని సఖ్యత లేకుండా పోయింది.



### లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం

# ఇండ్లు అప్పగించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జూన్ 10 లోపు మంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహణ**

**ప్రతి లబ్ధిదారుని పేరు మీద విద్యుత్ మీటర్ కనెక్షన్ అందించాలి**

**పెద్దపెల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే -27:
డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు ఎంపిక చేసిన లబ్ధిదారులకు వాటిని అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని చింతపల్లి రాంపల్లిలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డు , త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.

మిగతా 4లో...

### ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో

# కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

**సీఎం రేవంత్ రెడ్డి**

**పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా**

**జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి**

**వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు**

**జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**



**కరీంనగర్ బ్యూరో, మే 27, (ప్రజాజ్యోతి)**
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకపాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.

మిగతా 7లో...

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -27 :** జిల్లాలో నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్దం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల దయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ %డ%బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 28 నాటికి సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి పి. కరుణాకర్ ఏ సి పి.జి. కృష్ణ ఆర్డిఓ గంగయ్య కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# గిగ్ , ప్లాట్ ఫాం కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలి

**సహాయ కార్మిక అధికారి ఎంకే హేమలత**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -27:** 2024-25 సంవత్సరంలో ప్రభుత్వం ఎడిట్ స్కూల్స్ గిగ్ , ప్లాట్ ఫాం కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి ఎంకే హేమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేసే గిగ్, ప్లాట్ ఫాం కార్మికులను కలుపుకొని సామాజిక భద్రత విస్తరిస్తున్నట్లు తెలిపారు. 2025-26 సంవత్సరాలకు సంబంధించి ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి యోజన, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజనను ఇట్టి కార్మికులకు విస్తరిస్తున్నామని, ఈ శ్రమ పోర్టల్ లో కార్మికుల నమోదు చేసుకుంటే వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మే 31 వరకు ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని కొరియర్ హోమ్ సర్వీసెస్ ,ఫుడ్ డెలివరీ ,ఏసీ టెక్నీషియన్, గ్రాఫిక్ డిజైనర్స్ తో పాటు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ,జొమాటో సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరూ వినియోగించుకోవాలని, తప్పనిసరిగా ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి ఎంకే హేమలత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పరస్పర సహకారంతో మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**ప్రజావాణిలో ఫిర్యాదుపై ఇందుర్తిలో ఎఫ్డిఓ విచారణ**




**చిగురుమామిడి మే 27(ప్రజా జ్యోతి):** మత్స్యకారులు పరస్పర సహకారంతో ఆర్థికాఅభివృద్ధి సాధించాలని, ఐకమత్యంతో సంఘాన్ని ఆదర్శంగా నిలుపుకోవాలని జిల్లా మత్స్య అభివృద్ధి శాఖ అధికారి (ఎఫ్ డి ఓ) మంజుల పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని మత్స్య పరిశ్రమక సహకార సంఘం భవనంలో మాజీ అధ్యక్షులు గౌరవేనీ కనకయ్య,లింగమూర్తి, తిరుపతి,కూన కృష్ణం రాజులు ఈనెల 19న ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం మత్స్యకారుల అందరి సమక్షంలో ఎఫ్డిఓ మంజుల విచారణ చేపట్టారు.అనంతరం ఎఫ్ డి ఓ మంజుల మాట్లాడుతూ సంఘంలో తప్పకుండా సర్వసభ్య సమావేశాలు నిర్వహించాలని, సంఘంలో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరికి చేపలు విక్రయించగా వచ్చిన వాటాదనాన్ని పంపిణీ చేయాలని అధ్యక్షులకు ఆదేశించినట్లు చెప్పారు.వాటా దనం పంపిణీ చేశాకే మెజార్టీ సభ్యుల ఆమోదమేరకే చేపలను పట్టే కార్యక్రమానికి తీర్మానం చేయాలన్నారు.సంఘం డబ్బులతో కొనుగోలు చేసిన 2గుంటల భూమి విషయమై మరొకసారి మాజీఅధ్యక్షులు,పాలకవర్గ సభ్యుల సమక్షంలో సమావేశమై చర్చించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని వారికి చెప్పినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకృష్ణ,సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్,కార్యదర్శి కూన ముత్తయ్య, ఉపాధ్యక్షులు బొల్లి రాజయ్య, మాజీ అధ్యక్షులు కునచ్చుల మహేందర్,సంఘం డైరెక్టర్లు,మత్స్యకారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెరుగైన విద్య అందించేందుకు కృషి

**సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్**

**గోదావరిఖని , మే 27 (ప్రజా జ్యోతి)**



సింగరేణి పాఠశాల ద్వారా మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని సింగరేణి జిఎం బి.లలిత్ కుమార్ అన్నారు.సింగరేణి ఉన్నత పాఠశాల,సెక్టర్2 హెడ్ మాస్టార్ గా భాధ్యతలు చేపట్టిన బి.సంతోష్ మంగళవారం అర్జీ1 జిఎం లలిత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక జీఎం కార్యాలయంలో జీఎం కు పుష్ప గుచ్ఛ%శీ% అందజేశారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యను అతి తక్కువ ఫీజుతో అందిస్తున్నామని, విద్యార్థులు చక్కగా చదివి తల్లిదండ్రులు,ఉపాధ్యాలతో పాటు సింగరేణికి మంచి పేరు తీసుకవచ్చేలా విధ్యార్థులకు ఉన్నత విధ్యను భోధించాలని సూచించారు.పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. విద్యార్థులు బాగా చదివి,మంచి అవకాశాలు అందిపుచుకోనేలా వారిని తీర్చిదిద్దాలని జిఎం ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కరస్పాండెంట్ డి.కిరణ్ బాబు,సీనియర్ పిఒ హనుమంత రావు పాల్గొన్నారు.

# మడేలేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి సహకరించాలి...

**చిగురుమామిడి మే 27(ప్రజా జ్యోతి)**



మడేలేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని రజక కులస్తులు కోరుతున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ శివారులోని కట్టపై గల మడేలేశ్వర స్వామి ఆలయం వద్ద వరుకొలు రవీందర్ ఆధ్వర్యంలో రజకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రజక కులస్తులు మాట్లాడుతూ తాక్కల్లా కుంట కట్టపై గత 80ఏళ్ల క్రితం తమ పూర్వీకులు నిర్మించిన మడేలేశ్వర స్వామి ఆలయం పూర్తి శిథిలావస్థకు చేరిందని,దీంతో తాము పునర్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు రజకులు తెలిపారు.గ్రామంలోని అన్ని కులాల వారు,అన్ని పార్టీల నాయకులు సహకరించినట్లయితే మడేలేశ్వర స్వామి ఆలయం నిర్మాణం జరుగుతుందని వారు ఆకాంక్షించారు.వీలైనంత త్వరలో ప్రభుత్వం సహకారంతో,గ్రామస్తుల అందరి సహకారంతో మడేలేశ్వర స్వామి ఆలయాన్ని పునర్ నిర్మిస్తామని రజక కులస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక కులస్తులు వరుకొలు సారయ్య,వరుకొలు కనకయ్య, వరుకొలు వెంకటయ్య, వరుకొలు సమ్మయ్య, వరుకొలు కనకయ్య,వరుకొలు పర్శయ్య, వరుకొలు రవి,వరుకొలు రవీందర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గైర్హాజరైన ఉద్యోగులకు కౌన్సిలింగ్

**రామగిరి, మే 27 (ప్రజాజ్యోతి) :**



రామగుండం-3 (ఆర్జీ-3), అడ్రియాల ప్రాజెక్టు ఏరియా (ఏపీఏ) జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మే 30న గైర్హాజరైన ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కార్పొరేట్ కార్యాలయం ఆదేశాల మేరకు, 2024లో 100 కంటే తక్కువ మస్టర్లు లేదా 2025 ఏప్రిల్ వరకు 50 కంటే తక్కువ మస్టర్లు నమోదు చేసిన ఆర్జీ-3, ఏపీఏ పరిధిలోని గనులు మరియు విభాగాల ఉద్యోగులు ఈ కౌన్సిలింగ్‌కు హాజరు కావాలన్నారు. సెంటినరీకాలనీలోని సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్‌లో ఉదయం 9 గంటల నుండి జరగనున్న ఈ కౌన్సిలింగ్ కు సంబంధిత ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. సంస్థాగత క్రమశిక్షణ, పనితీరును మెరుగుపరిచేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు నాగేశ్వరరావు పేర్కొన్నారు, మరియు సంబంధిత గనుల సంక్షేమాధికారులను గైర్హాజరైన ఉద్యోగులకు సమాచారం అందించి, వారి హాజరును నిర్ధారించాలని ఆదేశించారు.

## మాజీ సర్పంచ్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

కొనరావుపేట:మే. 27. (ప్రజాజ్యోతి)



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దర్శన్ గుట్టపైన అక్రమ కట్టడాలు జరుగుతున్నందున ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు అక్రమించినందుకు వాటిని పర్యవేక్షించడానికి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సింగారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు అక్కడికి వెళ్లగా వారిని అడ్డుకొని అక్కడ ఉన్నటువంటి మాజీ సర్పంచ్ మల్లేశం బిజెపి కార్యకర్తలతో అసభ్య పదజాలంతో బూతులు తిట్టడం జరిగిందనీ అలాంటి వ్యక్తి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోనరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఆ వ్యక్తి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ జిల్లా కౌన్సిల్ నెంబర్ గొట్టె రామచంద్రం నాయకులు జింక వెంకటి మోతుకు మోహన్ బైరగొని సురేష్ గౌడ్ చింతల పరశురాములు దండు శంకర్ కృష్ణ స్వామి బైరగోని శ్రీను రమేష్ జితేందర్ రెడ్డి రాజు మహేష్ మల్లేశం అఖిల్ కార్యకర్తలు ఉన్నారు

## రామగుండంను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

**ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్**

గోదావరిఖని , మే 27 (ప్రజా జ్యోతి)



రామగుండంను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు.ఎన్టీఆర్ నగర్ నుండి 2ఇన్ క్లెయిన్ ఎస్ టి పి వరకు అమృత్-2 పథకం కింద 2కిలో మీటర్ల పొడవైన క్లోజ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.రామగుండం ఎమ్మెల్యే మంగళవారం గోదావరిఖని కళ్యాణ్ నగర్ లో అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజలచే ప్రారంభం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నగర అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సత్వర స్పందన,నిర్మాణాత్మక పరిష్కారమే తమ లక్ష్యమన్నారు.ఈ ప్రాజెక్టు రూ.20 కోట్లతో వ్యయంతో చేపడుతున్నట్లు చెప్పారు.ఈ ప్రాజెక్టు రామగుండం పట్టణ ప్రగతిలో మరో మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావంవ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఈఈ రామన్, డిఈ నాయక్,సంబంధిత మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## విత్తనాల షాపుల్లో తనిఖీలు... నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

జమ్మికుంట, మే27( ప్రజాజ్యోతి):

జమ్మికుంట పట్టణంలో ఎరువులు, విత్తనాల దుకాణాల్లో పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, మండల వ్యవసాయాధికారికి ఖాదర్ హుస్సేన్ లతో కలిసి మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్లు, స్టాక్‌బోర్డులు, బిల్లు పుస్తకాలు పరిశీలించడంతో పాటుగా విత్తనాల బ్యాగులను పరిశీలించారు. సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మలని సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు కు తప్పని సరిగా బిల్లు తీసుకోవాలన్నారు. ఏ డీలర్ అయిన విత్తనాలు ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే సీడ్ యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..



## యువజన కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం ముఖ్యమంత్రికి అందించండి

జమ్మికుంట, మే27(ప్రజాజ్యోతి):

జమ్మికుంట అభివృద్ధి కోసం కాంగ్రెస్ యువజన నాయకులు వినతిపత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి అందజేయాలని గట్టు సాయిరాం అన్నారు.. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాయిరాం మాట్లాడుతూ సోమవారం కొందరు కాంగ్రెస్ యువజన నాయకులు ఎంపీ బండి సంజయ్ చిత్రపటానికి వినతిపత్రం అందజేస్తూ జమ్మికుంట రేల్వే స్టేషన్ అభివృద్ధికి పాటుపడాలంటూ వినతి పత్రం అందజేయడం పై మండిపడ్డారు..టీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ హయాంలో తేలేనాన్ని నిధులు జమ్మికుంట రైల్వే స్టేషన్ కి అందించారని తెలిపారు.. బండి సంజయ్ ఎంపీ అయ్యాకనే జమ్మికుంటలో ఎక్కువ రైళ్లకి హల్టింగ్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి ఎన్ని నిధులు కేటాయించారో యువజన నాయకులు తెలుపాలన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా అభివృద్ధి ఏడ కనపడట్లేదని ఇప్పటికీ కొన్ని శాఖలలో మంత్రులను నియమించకపోవడం ఆ యొక్క శాఖలకు



అవమానకరం అన్నారు. అధికారం లోకి రాకముందుకు ఎన్నో హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికీ నాతో ప్రభుత్వం నడపడం అయితలేదని చెప్పడం చేతకానితనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు..ఇంకొకసారి బండి సంజయ్ ని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్త గణపతి రెడ్డి ,దేవులపల్లి నవీన్ ,వంశీ, రమేష్ ,గణేష్ ,యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పిసిపిఎన్డిటి అడ్వైజరి కమిటి సమావేశం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే 27:

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మంగళవారం రోజున డిఎంహెచ్ ఓ అన్న ప్రసన్న కుమారి అధ్యక్షతన పి.సి.పియన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 31 రిజిస్ట్రేషన్ స్కానింగ్ కేంద్రాల్లో ప్రతి నెల కొన్నింటిని తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరం అని, మా దృష్టి కి రాకుండా, ఇప్పటికైనా స్కానింగ్ మిషన్ కలిగి వున్న హాస్పిటల్ లు ఏమైనా వుంటే పి. సి. పి. ఎన్.డి.టి. చట్టం 1994 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. లేనిచో కఠిన చర్యలు చట్ట ప్రకారం తీసుకోక తప్పదు అని హెచ్చరించారు. గోదావరిఖని లోని లోటస్ స్కాన్ కేంద్రం రిన్యూవల్ కొరకు, పెద్దపల్లి లోని తిరుమల ఆసుపత్రి న్యూ రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తులు సమర్పించగా, సలహా కమిటీ పరిశీలించి జిల్లా అప్రోప్రేయేట్ అథారిటీకి సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఈ మధ్య తనిఖీ చేసిన స్కానింగ్ కేంద్రాలలో తీసుకున్నచర్యలను, ఎదుర్కొన్న ప్రతిబంధకాలను ఈ కమిటీలో సమీక్షించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.రాకేష్ చట్ట పరమైన సలహాలు ఇచ్చారు . జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి టీమ్ సభ్యులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులు అభినందించారు ఇంకా తనిఖీలు పెంచాలని కోరారు .ఈ సమావే శంలో డా.వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్. ఎన్), డా.స్రవంతి, గైనకాలజిస్ట్, డా. రవీందర్ (పిడియాట్రిషియన్), కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అధ్యక్షులు, జగన్ డి.పి. ఆర్. ఓ. పాల్గొన్నారు.

## బీసి విద్యార్థులు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులను సమర్పించాలి

**జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే -27:

2024-25 సంవత్సరంలో ప్రభుత్వం ఎడిట్ స్కూల్స్ నందు చదువుతున్న 9వ తరగతి %ం% 10వ తరగతి బీసీ విద్యార్థులు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులను సమర్పించాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1,50,000 పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు మించి ఉండకూడదని, మీసేవ ద్వారా తహసిల్దార్ చేజారి చేయబడిన ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బీసీ కుల ధృవీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్ కాపీ తో విద్యార్థులు ఆన్ లైన్ లో వెబ్ సైట్ http:// telangana epass.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకొవాలని తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు 9 10వ తరగతి బీసీ విద్యార్ధిని విద్యార్థులు ఫ్రెష్ రెన్యువల్ ఉపకారవేతనాల దరఖాస్తులను చేసుకునేలా చూసి అట్టి దరఖాస్తులను వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలని బీసీ అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మీ సేవా కేంద్రాలను నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**ప్రతి మీసేవా కేంద్రంలో సిటిజన్ చార్టర్ ఏర్పాటు**

**మీ సేవా కేంద్రాల నిర్వహణ పై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే-27:** మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మీ సేవా కేంద్రాల నిర్వహణ పై సంబంధిత అధికారులు, మీ సేవా కేంద్రాల ఆపరేటర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం మీ సేవ కేంద్రాలలో అవసరమైన పెయింటింగ్, అందిస్తున్న సేవలను వివరించేలా నోటీస్ బోర్డు వివరాలను ఏర్పాటు చేసుకోవాలని అదనప కలెక్టర్ తెలిపారు. ప్రజలకు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇతర ముఖ్యమైన పత్రాల జారీ అంశంలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విధులు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మీసేవా కేంద్రాల నిర్వహణ పట్ల ఆపరేటర్లు అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదులు వస్తే తహసిల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఎవరైనా ఆకస్మికంగా తనకే నిర్వహించ వచ్చని అన్నారు. మీసేవా కేంద్రంలో ప్రతి సర్వీసు కు ఎంత చెల్లించాలి, ఎన్ని రోజులలో సర్టిఫికెట్ జారీ అవుతుందో వివరాలతో సిటిజెన్ చార్టర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మీ- సేవా కేంద్ర నిర్వాహకులు సరిగ్గా పని చేస్తే ప్రజలలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. మీ సేవా కేంద్రాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని ,ప్రజల నుంచి సిటిజన్ చార్టర్ లో పేర్కొన్న మేరకు మాత్రమే నగదును తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈడిఎం కవిత, మీ సేవా జిల్లా మేనేజర్ విద్యా సాగర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల అప్పగించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జూన్ 10 లోపు మంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహణ**

**ప్రతి లబ్ధిదారుని పేరు మీద విద్యుత్ మీటర్ కనెక్షన్ అందించాలి**

**పెద్దపెల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే -27:** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు ఎంపిక చేసిన లబ్ధిదారులకు వాటిని అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని చింతపల్లి రాంపల్లిలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డు , త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేసి ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు అప్పగించాలని కలెక్టర్ తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అప్పగించి, ఇండ్లు శుభ్రం చేయించాలని, ప్రతి ఒక్కరికి ఓనర్ పేరు మీద విద్యుత్ మీటర్ మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. జూన్ 10 లోపు మంత్రి వర్యుల సమయం తీసుకుని వారి చేతులమీదుగా లబ్ధిదారుల గృహ ప్రవేశం చేయించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### దేశానికి నెహ్రూ అందించిన

# సేవలు చిరస్మరణీయం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్**



**ఇల్లందకుంట,మే27( ప్రజాజ్యోతి):** భారత మాజీ ప్రధాని దివంగత నేత జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమం ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు..నాయకులు మాట్లాడుతూ నెహ్రూ గారు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యం రావడానికి కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో దేశ ప్రజలను ఐక్య పరిచి బ్రిటీష్ వాళ్లకు దీటుగా ఉద్యమించి, బ్రిటీష్ పాలన నుంచి దేశాన్ని విముక్తి చేసిన యోధుడు నెహ్రూ ని కొనియాడారు. నెహ్రూ తొలి ప్రధానిగా, పండితుడిగా, చరిత్రకారుడిగా భారత రాజకీయలలో కీలకంగా వ్యవహరించారు.శక్తివంతమైన నాయకత్వ పటిమతో నెహ్రూ చేసిన కృషి మరువలేనిది గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, కనుమల్ల రామకృష్ణ, ఎక్కేటి సంజీవరెడ్డి, గంగారం మహేష్, ఆలయ ధర్మకర్తలు కురుమిళ్ళ చిరంజీవి, కారింగుల రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య, యం తిరుపతిరెడ్డి, భోగం సాయి రామ్, బండి మల్లయ్య, మూరెడ్ల రమేష్, తోడేటి కీషన్, తెడ్ల బీరయ్య, ఆకుల రాము, గోరుకుంట్ల స్వామి,గొడుగు మానస, దంసాని తిరుపతి, గూడెపు ఓదెలు, రేణిగుంట రవీందర్, పుట్ట రాజు, పెద్ది అభిలాష్, మారేపల్లి వంశీ, మేకల సుధాకర్ రెడ్డి, మురహరి తిరుపతి మోత్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టణ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బీఎస్పీ నాయకులు



**జమ్మికుంట, మే27( ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణ సిఐగా నూతన పదవి బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ గౌడ్ ని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి గౌతమ్ బుద్ధుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షులు దాసరపు మహేందర్, నియోజకవర్గ కార్యదర్శి రాచపల్లి రమేష్, చిట్యాల ప్రవీణ్, తిప్పారపు రాజేష్, జూపాక ప్రభాకర్, రాచపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### గాయపడిన హమాలి కార్మికుడికి

# నష్ట పరిహారం చెల్లించాలి

**సిఐటియు పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి సి పెళ్లి రవీందర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 27:** సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గాయపడిన హమాలి కార్మికుడికి నష్ట పరిహారం చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ కి, డి సి ఓ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చినట్లు పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నక్క లక్ష్మయ్య % పోచయ్య గ్రా, జయ్యారం మం,పాలకుర్తి జిల్లా పెద్దపల్లి కి చెందిన మేడిపల్లి పిఏసిఎస్ సొసైటీ సమాలి కార్మికుడు వడ్లు లారిలోకి ఎక్కిస్తుండగా బస్తాలు జారి లారి పై నుండి కిందపడగా వెన్ను పూస విరిగి తీవ్రంగా గాయపడ్డాడని, వెంటనే కరీంనగర్ చందా న్యూరో ట్రామా కేర్ సస్పిటల్ కు తరలించగా డాక్టర్స్ వైద్యం చేసి వెన్ను పూస విరిగిందని తెలిపారు అన్నారు .నక్క లక్ష్మయ్య నిరుక్షేద కుటుంబానికి చెందిన వ్యక్తి.తను పని చేస్తే తప్పా కుటుంబం గడవలేని పరిస్థితిలో ఉంది. తను పనిచేయక పోవడం వలన కుటుంబ పరిస్థితి దీన స్థితికి చేరుకుంది. అతను ఇంకా కోలుకోవడావడానికి సంవత్సరం పాటు సమయం పడుతుంది.ఇప్పటి వరకు మేడిపల్లి పిఏసిఎస్ సొసైటీ అధికారులు, సొసైటీ చైర్మన్ స్పందించక పోవడం సరైనది కాదు.కావున వారి కుటుంబ పోషనకు మరియు వైద్య ఖర్చులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు కోత్తూరి సదానందం,నక్క కుమార్, బిసిపెల్లి కొత్తూరు మల్లేష్,స్వామి,మల్లేష్,రాజయ్య, చంద్రమౌళి, నాంపల్లి భూమయ్య, లెక్కల విష్ణు, బోయిని లక్ష్మణ్, చింతకింది భూమయ్య, రాజేశం, ఐలయ్య, చింతకింది మల్లేష్, కాసర్ల రమేష్, మెరుగు పర్వతాలు, మెరుగు లింగయ్య,గద్దల సతీష్ బ్రహ్మం వడ్లకొండ తిరుపతి, కొత్తూరు హరికృష్ణ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ కాటమయ్య దేవుళ్ళ కటాక్షంతో అందరూ చల్లంగా ఉండాలి

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 27**

రేణుక ఎల్లమ్మ దేవత కాటమయ్య దేవుళ్ళ కరుణ కటాక్షంతో అందరూ చల్లంగా ఉండాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీరుచంపేట్ గ్రామంలో మంగళవారం రోజున ఎల్లమ్మ దేవత బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కాటమయ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టారు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాజీ ఎంపీపీ తదితరులను శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోచల సదానందం గౌడ్ మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం శ్రీరాంపూర్ మాజీ సర్పంచి మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ కులస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పిడుగు పాటుతో మహిళకు గాయాలు

**మల్యాల, మే 27 ,ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో పిడుగు పాటుతో మహిళకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జేరిపోతుల సుమలత భర్త రవి అను ఆమె పిల్లలతో మధ్యాహ్నం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో పిడుగుపాటుతో చేతికి గాయాలయ్యాయి. ఉరుములు మెరుపులతో పిడుగు దాటికి ఇంటి పెచ్చులు ఊడిపోయి, విద్యుత్ తీగలు కాలిపోయాయి. పిడుగు పాటును గమనించిన స్థానికులు ఆ మహిళ ఇంట్లోకి వెళ్లి చూడగా చేతికి గాయాలు మహిళకు చెవులు వినిపించకపోవడం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ అంబులెన్స్ ద్వారా మహిళను ప్రథమ చికిత్స నిమిత్తము ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# తీర్థయాత్రలకు వెళ్లే వారి కోసం ప్రత్యేక రైళ్లు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే 27:**

తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.

ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర–**SCZB+44**): ఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. . ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్,భువనేశ్వర్.మీదుగా.వెళ్తుంది.

ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర - **SCZBG43**): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ – ఓంకారేశ్వర్) – త్రయంబకేశ్వర్ – భీమశంకర్ %-% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధడ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది.

**సౌకర్యాలు:** రైలు, బస్సు, హొటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712,9281495845,9281030749,9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు **www.irctc-tourism.com** వెబ్సైట్ ని సంప్రధించాలని పేర్కొన్నారు.

### కోసనపల్లి శ్రీ కాలభైరవ దేవాలయంలో

# అమావాస్య మంగళవారం విశేష పూజలు

**జగిత్యాల రూరల్, మే27,ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కోసనపల్లి గ్రామంలోస్వయంభూగా వెలిసిన కాలభైరవ దేవాలయంలో అమావాస్య మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. శని దేవుడి జన్మదినం, అమావాస్య మంగళవారం విశేష దినాన్ని పురస్కరించుకొని కాలభైరవ దేవాలయంలో భక్తులు స్వామి వారికి కూష్మాండ హారతి సమర్పించారు. గొల్లపల్లి, జగిత్యాల తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కాలభైరవుడికి మొక్కలు తీర్చుకున్నారు. దేవాలయ ప్రధాన అర్చకులు సాయి మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం స్వయంభూగా వెలిసిన కాలభైరవ స్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే నరఘోష,శత్రు బాధలు తొలగి భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయిని తెలిపారు. ప్రతి



ఆదివారం, మంగళవారం, అమావాస్య, అష్టమి రోజులలో స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తామని తెలిపారు ఈ పూజలలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొండగట్టులో భక్తుల రద్దీ...





**మల్యాల, మే 27,ప్రజా జ్యోతి:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుండి క్యూ లైన్ లో భక్తులు బారులు తీరారు. వేసవి సెలవు కావడంతో కాళేశ్వరం సరస్వతి నది పుష్కరల స్నానం ఆచరించిన భక్తులు కొండగట్టు అంజన్నను దర్శించుకుని ఇంటికి ప్రయాణమయ్యారు. రాష్ట్రం నలుమూల నుండి వచ్చిన భక్తుల వాహనాలతో పార్కింగ్ స్థలం కిక్కిరిసిపోయింది. వై జంక్షన్ దగ్గర వాహనాల రాకతో కొంతసేపు వాహనాలు స్తంభించిపోయాయి. ట్రాఫిక్ ని గమనించిన పోలీస్ సిబ్బంది వాహనాలను నిర్వహించే ప్రయత్నం చేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు వారి యొక్క పనిలో నిమగ్నమై ఉన్నారు.

## ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్‌లు

# కీలక పాత్ర పోషించాలి

**సీఎం రేవంత్ రెడ్డి**

**పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది**

**మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా**

**అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం**

**వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి**

**వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు**

**అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10000 రూపాయల పరిహారం**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే-27:** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకపాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ప్రచారాలు బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు



చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు.భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 2 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జీలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు.ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హమాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు.భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రధాన కార్యదర్శి కెబి రామకృష్ణారావు మాట్లాడుతూ, రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య , సురేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్‌లు

# కీలక పాత్ర పోషించాలి

**సీఎం రేవంత్ రెడ్డి**

**పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది**

**మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా**

**అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం**

**వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి**

**వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు**

**అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10000 రూపాయల పరిహారం**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై**

**జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**




**కరీంనగర్ బ్యూరో, మే 27, (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకపాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ప్రచారాలు బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు.భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 2 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్దం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు.ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు.భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రధాన కార్యదర్శి కెబి రామకృష్ణారావు మాట్లాడుతూ, రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

